మన
నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com




ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 149 | 26 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

**కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది**

**టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం.

మిగతా 2 లో



02

# మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

**● లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి ● టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ ● మంత్రి సీతక్క వెల్లడి**

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

27 న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు

ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు



**హైదరాబాద్,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు.



జెండా ఊపి ప్రారంభించిన సిఎం

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1



**హైదరాబాద్,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు.

మిగతా 2 లో




# గుండాలను జైలుకు పంపిస్తాం

**ఎన్నికల రోడ్‌షోలో రాజ్‌నాథ్ సింగ్**

**కోల్‌కతా,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమబెంగాల్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతోంది. రాష్ట్రం నుంచి గూండాలను ఏరివేసేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కట్టుబడి ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

మిగతా 2 లో



02

# సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా

- సంస్కరణలకు అనుగుణంగానే విజన్-2020 అమలు
- టెక్నాలజీని అందుపుచ్చుకోవడంతోనే ఫలితాలు
- పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం
- ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్
- టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు అందుకోవడం ఆనందం
- దీంతో ఏపికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం
- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ అవార్డు కార్యక్రమంలో చంద్రబాబు



# మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

**కోల్‌కతా,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాట పడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత- సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు.

మిగతా 2 లో

# ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

**సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించాలి**

**ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం**



02

# అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం



**బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటన**

**కోల్‌కత,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు.

మిగతా 2 లో

# మున్సిపల్ కార్మికురాలికి ఆర్థిక సహాయం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(ఏప్రిల్25)**

పట్టణానికి చెందిన మున్సిపల్ శానిటేషన్ కార్మికురాలు మోర్తాడ్ భాగ్యలక్ష్మి అనారోగ్యంతో మరణించగా శనివారం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,వైస్ చైర్మన్ నవీన్,కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సాయిటేషన్ సిబ్బంది వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి 5,000, వైస్ చైర్మన్ నవీన్ 3,000 ఆర్థిక సహాయం అందించగా 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ 5,000 సహాయం అందించారు.అలాగే మున్సిపల్ కార్మిక సంఘం తరఫున 10,000, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ద్వారా మున్సిపల్ కార్యాలయం తరఫున 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పందిరి రమేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# తూకం మొదలు పెట్టి రైతులను ఆదుకోవాలని బీజేపీ వినతి

**దండేపల్లి ఏప్రిల్ -25( నేషనలిస్ట్ వాయిస్ )**

బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా నాయకులు గోపతి రాజయ్య ఆధ్వర్యంలో దండేపల్లి ఎంఆర్ఓ ఆఫష్ లో డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం ఇయ్యటం జరిగింది యాసంగిలో రైతు లు కాయ కష్టం చేసి పండించుకుని వరి కోతలు మొదలు పెట్టి ఈప్పటికి 20 రోజులు దాటిన వరికుప్పలు అరపెట్టుకొని ఎదురు చూస్తున్నప్పటికి తూకం వెయ్యడం లేదు వేంటనే తూకం మొదలు పెట్టి రైతు లను ఆదుకోవాలని వినతి పత్రం ఇయ్యటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి సురేందర్ వెల్గనూర్ సర్పంచ్ మానస తులసి కన్నెపల్లి మాజీ సర్పంచ్ రజిని సురేందర్ మాజీ ఉపసర్పంచ్ దుమ్మని సత్తయ్య టేక్మాట్లా గురువయ్య నాయకులు గుర్రం రాజన్న మల్యాల రమేష్ చెంద్రమోగిలి తతితరులు పాల్గొన్నారు



# మండల అభివృద్ధికై ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 25**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను,వారి నివాసంలో కలిసిన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,ఆత్మకూర్ (యం) మండల అభివృద్ధికై కలిసి మండలానికి నిధులు కోరారు. దానికి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెన్నాయి కోడె నగేష్,కౌసన కిష్టయ్య, కట్టెకోల హనుమంతు,కందడి అనంతరెడ్డి,దయ్యాల శ్రీనివాస్,తవిటి నర్సిరెడ్డి,మురారిశెట్టి సురేష్, తౌండల అనిల్,ఏశ బోయిన రవి తదితరులు పాల్గొన్నారు.



# భారత జనాభా గణన 2027 లో భాగం గా స్వీయ గణన 26.ఏప్రిల్ నుండి మే 10 వరకు తహసిల్దార్.జి .శ్రీనివాస్

**తొర్రూరు ఏప్రిల్ 26 నేషనలిస్ట్ వాయిస్**



తొర్రూరు మండలం లోని ప్రతి కుటుంబ సభ్యులు భారత్ ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం 26 వ తారీక్ నుండి జనాభా గణన ప్రారంభ మైంది.కావున ప్రతి సభ్యుడు తమ కుటుంబ వివరాల ను గణన వెబ్సైట్ లో పొంది పరచ గలరని ఈ అవకాశం మే 10 వ తారీక్ వరకు ఉండును .కావున ఈ అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోగలరని తొర్రూరు తహసిల్దార్ జి.శ్రీనివాస్ పత్రికా విలేకర్ల సమావేశం తెలియ జేశారు.గ్రామం పేరు పిన్కోడ్ ఒక కుటుంబాని కి ఐ డి ఉంటుందని భవిష్యత్ లో చేర్పులు మార్పుల కు అవకాశం ఉంటుందని తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్లాట్ల ఆక్రమణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 25**

పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన వీర నారిమనుల సంఘ అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర భాయ్ అను వ్యక్తి గ్రామం లో అనేక సమస్యలు సృష్టిస్తూ గ్రామం లో ఎప్పటికప్పుడు అవినీతి పరులకు కొమ్ము కాస్తూ నిరారంతరం ప్రజా పాలనకు ఆటంకం కలిగిస్తుంది. ఇది ఇలా ఉండగా పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన అర్వ లత -రామకృష్ణ అను వ్యక్తులు 2009 లో అప్పటి ప్రభుత్వం లో వాళ్లకు 192 సర్వే నెంబర్ లో ప్లాట్ నెంబర్ 193లో 75 గజాల స్థలం కేటాయించగా వారు పిల్ల చదువు నిమిత్తం ఖమ్మం లో నివాసం ఉంటూ అప్పుడప్పుడు వచ్చి చూసుకుంటూ వెళ్తున్నారు. కానీ 6 సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన వీరణారిమనుల మహిళా మండలి అధ్యక్షులుగా చలామణి అవుతున్న భూక్యా ఉపేంద్ర అను వ్యక్తి ఎవరు రావడం లేదని ప్లాట్ నెంబర్ 193 ను ఆక్రమించి చుట్టు రేకులు కట్టుకుని, ఇల్లు ఏర్పాటు చేసుకుని ఏంటిది అని అడగ్గా నాకు సంస్థల అందరు ఉంది మీరు నన్ను ఎం పీకలేరు అని వేదరింపులు చేస్తూ మీ అంతు చూస్తా అని బేద్రిస్తుంది. సదురుతున్న ప్లాట్ ఓనర్స్ అయినా అర్వ లత - రామకృష్ణ లు అనేక మార్లు పోలీస్ స్టేషన్ మరియు ఎం ఆర్ వో ఆఫీస్ లలో ఫిర్యాదు చేసారు. పూర్రతి ప్రభత్వ అధికారులందరు కూడా ఆ స్థలం అసలు అజమానులకు చెందుతుందని తేల్చి చెప్పిన కూడా వాళ్ళ స్థలాన్ని వదలకుండా



అడిగిన ప్రతి ఒక్కరిని సంఘము, సంస్థల పేర్లు చేస్తూ బెదిరిస్తూ వస్తున్నాన్నది.. ఇదే కాకుండా గ్రామం లో అవినీతి పరులకు కొమ్ము కస్తూ పాలనకు ఆటంకాలు కలిగిస్తూనే ఉంది.

మొదటిపేజీ తరువాయి

# గుండాలను జైలుకు పంపిస్తాం

'గూండాలను జైలుకు లేకుంటే పైకి పంపిస్తాం'అని హెచ్చరించారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో పశ్చిమబెంగాల్ ప్రజలకు ఎన్డీయే ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. రైతుల, యువజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టిసారిస్తామని అన్నారు. 'బెంగాల్‌లో గూండాలకు చోటులేదని ఇంతకుముందు కూడా చెప్పాను. గూండాగిరి చేస్తే జైళ్లకు పంపుతాం. లేకంటే అంతకంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి, మంచి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతాం' అని చెప్పారు. 'టీఎంసీ గూండాగిరి' పేరుతో బీజేపీ ఈసారి ఎన్నికల్లో విస్తృత ప్రచారం సాగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఏప్రిల్ 19న జరిగిన ఎన్నికల ర్యాలీలో టీఎంసీ గూండాలు, సిండికేట్లు, అవినీతి శక్తులకు ఇదే చివరి ఛాన్స్ అని హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల లోపు ఈశక్తులన్నీ లొంగిపోవాలని, లేదంటే మే 4వ తేదీ తర్వాత ఎవర్నీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఏప్రిల్ 29లోగా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవాలని సూచించారు. బెంగాల్ అసెంబ్లీ రెండో విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

మొదటిపేజీ తరువాయి

# అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 'దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి. 29న ఆరంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే తలకిందులుగా వేలాడదీసి దారిలో పెడతాం' అని అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

మొదటిపేజీ తరువాయి

# ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా

**ముంబై,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

**హైదరాబాద్,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

**హైదరాబాద్,ఏప్రిల్25 నేషనలిస్ట్ వాయిస్**

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్‌-÷బైర్ బాడీ రాకెట్. కార్బన్గ ÷బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

## - గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు

## - తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బందీ

## - మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్

## - గుంటనక్కలు, తోడేళ్ల మధ్య బందీగా కెసిఆర్

## - బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది

## - టిఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్ అని కల్వకుంట్ల కవిత అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో మర్చిపోలేని రోజుగా అభివర్ణించారు. 'నేను అమ్మవారి భక్తురాలిని. నాకు సింగరేణి చాలా ఇష్టం. మీకంటే ఆడబిడ్డలంటే మరింత ఇష్టం. రాష్ట్రంలో అంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20 ఏళ్లుగా తెలంగాణ జాగృతి ఎంతో కీలకంగా పనిచేసింది. బతుకమ్మ పాట వచ్చాక మన సంస్కృతికి ఊపిరి వచ్చింది. ఏమేమి కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కలలో నిజం కాలేదు. కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదు. బానిస సంకెళ్లు తెగుతాయనుకుంటే రైతులకు బేడీలు ఉద్యమకారులకు కేసులు వచ్చాయి. ఆనాడు పాలించిన కుటుంబంలో నేను ఒకదాన్ని. నాడు జరిగిన తప్పులకు క్షమించమని కోరుతున్నా. తెలంగాణ ప్రజల కలల సాకారం కోసం తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భవించింది. రేపటి నుంచి చూస్తారు మా పని ఎలా ఉంటుందో మా పోరాటం ఎలా ఉంటుందో.' అని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఆ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్నారు. అమ్మతనంతో పాలన సాగిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని.. అనేకమంది తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. నీళ్ల కోసం ఒక లక్ష ఇరవై ఒక్క వేల కోట్లు ఖర్చు పెట్టిందని.. 14 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందన్నారు. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరన్నారు. ఇప్పుడు కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి అన్నారు. 'ఆ సారు రారు.. గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు ఏమి తెలియదు కాబట్టి మాట్లాడరు అనుకుందాం. కానీ కేసీఆర్ ఎందుకు మాట్లాడట్లేదు. ఆనాడు టీఆర్ఎస్ కోసం, కేసీఆర్ కోసం కొట్లాడిన వాళ్లకు ఏమి దక్కింది? ఇది మన కేసీఆర్ కాదు.. నేను కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పాను. నన్ను బయటకు పంపి.. పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం. రెండేళ్ల తర్వాత మనమే అధికార పక్షం అవుతాం' అని కవిత వ్యాఖ్యానించారు.

# ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

## - పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు

## - అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం

## - మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

**కాకినాడ,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోలవరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు. కుమ్మరిలోవలోని 472 కుటుంబాలకు తమ ప్రభుత్వం రూ.30.38 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడించారు. పోలవరం ఎడమ కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని నిమ్మల తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# అబద్ధాల ప్రచారంలో సజ్జల దిట్ట

## - జగన్ హయాంలో రైతులు ఆత్మహత్యలు

## - నేడు వ్యవసాయానని పండగచేసి చూపుతున్నాం

## - సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ అచ్చన్నాయుడు

**అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

అబద్ధాలు ప్రచారం చేయడంలో వైసిఇ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్ముంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023-24లో 143 లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ది చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. ఆయిల్ పామ్ సాగులో ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి, ఉ÷ఎంను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఇంకా అబద్ధాలతో రైతులను మోసం చేయాలని చూస్తే ప్రజలే వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# ఏపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

## - సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు

**విజయవాడ,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్-2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ÷ూగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.

# పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

## - విద్యార్థిని ఆత్మహత్య

**మెదక్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న భయంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో ఈ విషాద ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఈ ఏడాది జరిగిన పరీక్షలకు హాజరైంది. అయితే పరీక్షలు అయిపోయినప్పటి నుంచి ఫెయిల్ అవుతానేమో అని సాయిప్రియకు భయం పట్టుకుంది. దీంతో పరీక్షల అనంతరం దిగులుగా ఉండేది. ఇది గమనించి తల్లి ఆమెకు ధైర్యం చెప్పింది. ఫెయిల్ అయిన ఫర్వాలేదని చెప్పింది. అయినప్పటికీ సాయిప్రియ టెన్షన్ పడుతూనే ఉంది. ఈ క్రమంలోనే శుక్రవారం కుటుంబసభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఇది గమనించిన సాయిప్రియ సోదరుడు తల్లికి చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# బిఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

- ఇప్పుడు నీతి పలుకులు పలికితే ప్రజలు నమ్మరు
- సిఎం రేవంత్‌ను విమర్శిస్తే ఓట్లు రాలవు
- కవిత పార్టీపై ఎంపి చామల విమర్శలు

హైదరాబాద్హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండగా అవినీతిలో భాగస్వామ్యం అయిన కవిత ఇప్పుడు పార్టీ పెట్టి ప్రజలను ఎలా నమ్మిస్తామని అనుకుంటున్నారని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎంపి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. శనివారం హైదరాబాద్ లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలిపారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆమె తెల్లకాగితం కాదని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మరని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# గుండాలను జైలుకు పంపిస్తాం

- ఎన్నికల రోడ్‌షోలో రాజ్‌నాథ్ సింగ్

కోల్‌కతా,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

పశ్చిమబెంగాల్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కుతోంది. రాష్ట్రం నుంచి గూండాలను ఏరివేసేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కట్టుబడి ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'గూండాలను జైలుకు లేకుంటే పైకి పంపిస్తాం'అని హెచ్చరించారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో పశ్చిమబెంగాల్ ప్రజలకు ఎన్డీయే ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. రైతుల, యువజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టిసారిస్తామని అన్నారు. 'బెంగాల్‌లో గూండాలకు చోటులేదని ఇంతకుముందు కూడా చెప్పాను. గూండాగిరి చేస్తే జైళ్లకు పంపుతాం. లేకంటే అంతకంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి, మంచి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతాం' అని చెప్పారు. 'టీఎంసీ గూండాగిరి' పేరుతో బీజేపీ ఈసారి ఎన్నికల్లో విస్తృత ప్రచారం సాగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఏప్రిల్ 19న జరిగిన ఎన్నికల ర్యాలీలో టీఎంసీ గూండాలు, సిండికేట్లు, అవినీతి శక్తులకు ఇదే చివరి ఛాన్స్ అని హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల లోపు ఈశక్తులన్నీ లొంగిపోవాలని, లేదంటే మే 4వ తేదీ తర్వాత ఎవర్నీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఏప్రిల్ 29లోగా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవాలని సూచించారు. బెంగాల్ అసెంబ్లీ రెండో విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# చెంచులక్ష్మి ఆశిస్సులతోనే తమ కార్యక్రమాలు

- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆనం తదితరులు

నెల్లూరు,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

ఏసీ సుబ్బారెడ్డి వారసులుగా తాము ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహాస్వామి ఆశీస్సులతో రాజకీయాలు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ కుటుంబ సభ్యులు ఈ ఆలయ బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం నెల్లూరు జిల్లాలోని చెంచులక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ అమ్మవారికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రఘురామకృష్ణరాజు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. తాము ఏ కార్యక్రమం తలపెట్టిన అమ్మవారి ఆశీసులతోనే చేస్తామని తెలిపారు. స్వర్గీయ ఏసీ సుబ్బారెడ్డి ఈ ఆలయ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారని ప్రస్తావించారు. తమ కుటుంబానికి అత్యంత ముఖ్యమైన దేవత చెంచామ్మ అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా చెంచమ్మ అమ్మవారిని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు మొక్కుతున్నారని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. ఈ దేవతను దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు అమ్మ అశీసులు ఉండాలని కోరుకుంటున్నానని రఘురామ అన్నారు.



# యుద్ధాన్ని తక్షణమే విరమించాలి

- అకారణమైన దాడితో అనిశ్చితి
- ప్రజా సమస్యలను పరిష్కారించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

బాపట్ల : ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్ ) :

ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ కలిసి తెచ్చిన యుద్ధాన్ని తక్షణమే విరమించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీ.కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డీ.రమాదేవి మాట్లాడుతూ.. ...యుద్ధంతో ప్రపంచమే కాకుండా భారతదేశ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. అణ్వాయుధాల పేరు చెప్పి అక్కడ తమ తొత్తు ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్,అమెరికా కలిసి తెచ్చిన యుద్ధం తక్షణమే విరమించాల్సిన అవసరం ఉందన్నారు.యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరగడమే కాకుండా భారతదేశ ప్రజలపై ధరల పెను భారం పడుతుందన్నారు.గ్యాస్ ధరలు పెరిగాయి,గ్యాస్ సంక్షోభంతో సామాన్యులు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు అయ్యాక డీజిల్,పెట్రోల్,గ్యాస్ ధరలు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు.యుద్ధం విరమణ అంశంపై భారత ప్రభుత్వం సరైన ధైర్యం చేయలేకపోతుందన్నారు.దీంతో భారతదేశ ప్రయోజనాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.గతంలోనే ఇరాన్ నుండి నేరుగా ఆయిల్ పైపులను నిర్మించుకొని ఉండి ఉంటే,దేశ ప్రధాని నరేంద్ర మోడీ చర్యలతో భారతదేశం నేడు ఈ పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చేది కాదన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి ఓడించిందని ఎన్డీఏ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.ఎన్డీఏ కూటమిలో నాయకుడిగా ఉన్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీనిపై అర్థం లేని విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.2010లో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయిందని,దీన్ని డీలిమిటేషన్ కు ముడి పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని రమాదేవి ప్రశ్నించారు.మహిళా రిజర్వేషన్ పై చంద్రబాబుకు సానుభూతి,నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,గంజాయి విక్రయాలు,మద్యానికి వ్యతిరేకంగా ర్యాలీలు పెట్టాలన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు,జగన్ మోహన్ రెడ్డిలు బీజేపీ కి తోత్తులుగా మారి రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.ఇదే విధానం కొనసాగితే ఆ రెండు పార్టీలకు రాష్ట్రంలో పుట్టగతులు ఉండవన్నారు.ప్రజా సమస్యలను పరిష్కారించడంలో,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు.బాపట్ల జిల్లాలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల,చీరాల ప్రాంతంలో మత్స్యకారులను బయటకు నెట్టేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.మత్స్యకారులను వృత్తికి దూరం చేయొద్దన్నారు.ఇటీవల బాపట్ల కు సంబంధించి వాడరేవు వద్ద ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ వద్ద పడవలు నిలుపుకునే కాలువను పూడ్చేసి మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఈ సమస్యను పరిష్కారించడంలో జిల్లా కలెక్టర్,మత్స్యశాఖ,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తిరిగి పాత కాలువను యధాతధంగానే కొనసాగించే విధంగా పునరుద్దరించాలన్నారు. దీనిపై మత్స్యకారులు చేస్తున్న ఉద్యమానికి సీపీఎం పార్టీ అండగా నిలుస్తుందన్నారు.ఉపాధి హామీ కూలీలు ఎదుర్కోంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలన్నారు.అదే విధంగా శనగ,పొగాకు,మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించి,కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,కొనుగోలు చేసిన ఉత్పత్తులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సీహెచ్.సింగయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాబురావు,సీహెచ్ మణిలాల్,నాయకులు కొండయ్య,కె. శరత్,వసంతరావు,ఆగస్టిన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# యూజ్ అండ్ కిల్.. జగన్ విధానం

- జగన్ కనుసన్నల్లోనే దస్తగిరి హత్య
- ఎక్కడికైనా దండయాత్ర చేసే జగన్..
- దస్తగరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలే
- ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శ

అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)



'యూజ్ అండ్ కిల్'.. ఇదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ పొలిటికల్ పిక్చర్ అని ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా జగన్ పార్టీ పద్ధతి మార్చుకోలేదని విమర్శించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా 'దండయాత్ర' చేసే జగన్.. తన సొంత జిల్లాలో తన ముఖ్య అనుచరుడు హత్యకు గురైతే కనీసం పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిలదీశారు. ఇది ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మంత్రి మండిపల్లి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన దస్తగిరిని భూ లావాదేవీల గొడవల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఠాలే హతమార్చాయని ఆరోపించారు. హత్య తర్వాత దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల కోట్ల విలువైన ఆస్తుల డాక్యుమెంట్లు లభించాయని, వాటిలో రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన భార్య, కుమారుడి పేర్లు ఉండటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఠాల భూదాహానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి, ఆ నిందను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ విష ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు దస్తగిరి హత్యను కూడా కూటమి ప్రభుత్వంపైకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి నేరస్థులను ప్రోత్సహించడం జగన్ నైజమని మండిపల్లి విమర్శించారు. వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి, నైతికత ఉంటే తక్షణమే అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమంగా సంపాదించి భూకబ్జాలు చేసి కట్టుకున్న ప్యాలెస్‌లు, వారి దౌర్జన్యాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టంచేశారు. భూములు, ఆస్తులు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.రాయలసీమలో నేర సామ్రాజ్యాలు స్థాపించడం జగన్‌కే చెల్లిందని, అందుకే అక్కడి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారని మంత్రి అన్నారు. వైసీపీ అరాచక రాజకీయాలను, కుట్రలను రాష్ట్ర ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.

# మద్దతు ధర చట్టం చేయండి.. రైతు రుణాలు రద్దు చేయండి

## - దేశవ్యాప్త రైతు ఉద్యమంతో నే సాధ్యం..- భూ సంస్కరణలు అమలు చేయాలి.
## - సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలి.
## - 60 సంవత్సరాలు దాటిన రైతులు,వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలి. -జంగారెడ్డిగూడెం రైతు సదస్సులో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే డిమాండ్..







జంగారెడ్డిగూడెం: ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్ )7

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులు తీసుకున్న పంట రుణాలను పూర్తిగా రద్దు చేసి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తెచ్చినప్పుడే రైతులు సంక్షోభం నుండి బయటపడతారని అప్పుడే అన్నదాతకు న్యాయం జరుగుతుందని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల సందర్భంగా ఉద్దరాజు రామం మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలోని సూర్య కిరణ్ ఫంక్షన్ హాలులో వ్యవసాయ సంక్షోభం- పరిష్కార మార్గాలు- మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం ఆవశ్యకతపై రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.

ముందుగా రైతాంగ పోరాట యోధుడు అమరజీవి ఉద్దరాజు రామం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముఖ్యఅతిథి అశోక్ ధావలే మాట్లాడుతూ ఉద్దరాజు రామం రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులుగా, నరసాపురం పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన పేరుని ఏర్పాటు చేసిన మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం అభినందనీయమని అన్నారు. జూన్ 3,4,5 తేదీలలో ఏలూరులో జరగనున్న రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆ గత 30 సంవత్సరాల కాలంలో రైతులు,కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు దాదాపు 5 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల సైతం అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ వాళు 200 సంవత్సరాల పాటు రైతాంగాన్ని దోపిడీ చేశారన్నారు. స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూసంస్కరణలు చేయకుండా రైతాంగానికి నష్టం చేసిందని విమర్శించారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో 50% ప్రజలు భూమిలేనివారిగా ఉన్నారని చెప్పారు. ఆ సంఖ్య ఆంధ్రప్రదేశ్ లో 54% ఉండగా, పంజాబ్ లో 49%, తెలంగాణలో 42% ఉన్నారని వివరించారు. హరిత విప్లవంతో పంటల సమృద్ధి సాధించినప్పటికీ రైతులకు మాత్రం మేలు జరగలేదన్నారు. 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలు అమలు చేయడంతో వ్యవసాయ సంక్షోభం మరింత పెరిగిందని అన్నారు. ప్రపంచం పై అమెరికా ఆధిపత్యం పెరిగిందని ఆందోళన చేశారు. 2014 తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలను మరింత వేగవంతం చేసిందని చెప్పారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు, నితీష్ లపై ఆధారపడి ముందుకు వెళు తోందని, బిజెపి చేస్తున్న దుర్మార్గాలను వీరు బలపరచడం దుర్మార్గమన్నారు.

మద్దతు ధర లేదు- ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి

వ్యవసాయంలో విత్తనాలు, ఎరువులు, డీజిల్, పెట్రోలు, విద్యుత్ సాగునీటికి సంబంధించిన ధరలు విపరీతంగా రైతు వ్యవసాయం భారంగా మారిందని చెప్పారు. పండించిన పంటలకు రైతు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర మాత్రం పెరగలేదన్నారు.కిలో కోకో ధర 2024లో రూ.వెయ్యి ధర వస్తే ప్రస్తుతం రూ.300 పడిపోయిందని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధర క్వింటాల్ కు రూ.2370 ఉందని, అయితే కేరళలోని వామపక్ష ప్రభుత్వం రూ. 800 బోనస్ కలిపి రూ.3వేలుకు పైగా ధర ఇస్తోందని, ఆంధ్రప్రదేశ్ లో బోనస్ ఇవ్వక వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు ఫలితంగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతుంటే పేదలు మరింత పేదలకు మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కావాలంటే దేశవ్యాప్తంగా భూసంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు ఖర్చులు తగ్గించి సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. అందుకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన రూ.16 లక్షల కోట్ల రూపాయలు రుణాలు రద్దు చేసిందని, రైతులకు మాత్రం పైసా కూడా రద్దు చేయలేదన్నారు.రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలు మాఫీ చేయాలని ఒక దఫా పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపయోగకరంగా ఆ సమగ్ర పంటల బీమా పథకం తీసుకోవాలని కోరారు. 60 సంవత్సరాలు దాటిన పేద రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం లో 200 రోజులు పనులు కల్పించి రూ.700 వేతనం ఇవ్వాలని, పాత ఉపాధి పథకాన్ని కొనసాగించాలన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలన్నారు. కార్మికులు, రైతాంగం ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్రాపు సూర్యనారాయణ, రామం ట్రస్ట్ అధ్యక్షులు మంతెన సీతారాం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, గిరిజన సంఘం జిల్లా నాయకులు పోలోజు నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు,ఆయిల్ పామ్ రైతు సంఘం నాయకులుపి.రామరాజు, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులపోరాట కమిటీ నాయకులు కొడవటి రామకృష్ణ, పొగాకు రైతు సంఘం నాయకులు సత్రం వెంకట్రావు, రైతు సంఘం జిల్లా నాయకులు బొద్దు రాంబాబు, సిరి బత్తుల సీతారామయ్య,కె. జలపాలు తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు అశోక్ ధావలే తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

# రాష్ట్రంలో కర్కోటకుడి పాలన

## - గురుకులాల్లో పిల్లలు చనిపోతున్న పట్టింపేదీ

## - సిఎం రేవంత్ పాలనపై కవిత విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

ఇది ప్రారంభం మాత్రమే, ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్ అని కొతత్గా టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సేనను ప్రకటించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని.. ఒక రాజకీయ నేతను అలా అనకూడదు.. కానీ, అనాల్సి వస్తుందన్నారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా.. సీఎం మాట్లాడట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. అందుకే కర్కోటకుడని అంటున్నాం.. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం, రెండేళ్ల తర్వాత మనదే అధికారమన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన ఆమె రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపతేం చేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం.. ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం.. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం.. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల వరకు యువతకు రుణాలు..ప్రభుత్వం దా÷-వారానే అందిస్తాం. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు నియమిస్తాం. ఉద్యమకారుల కు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం.. . సామాజిక న్యాయం సాధించాల్సిందే‘ అని ప్రకటించారు.అనంతరం బీఆర్ఎస్, కేసీఆర్ గురించి కవిత మాట్లాడారు. ‘మన కేసీఆర్ అయ్యింటే పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారు. మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు. జాతీయ పార్టీ పెడతానని చెప్పారు. సింగరేణిలో గనిలో కార్మికుడు చనిపోతే చూసొచ్చే వ్యక్తి. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. కేటీఆర్ మాట్లాడారంటే అనుకోవచ్చు. ఆయనకు రాజకీయం తెలియదు. ఒక కర్కోటకుడి పాలన నడుస్తోంది. ఇళ్లను కూల్చుతుంటే ఆదుకోవాల్సిన అమ్మలాంటి కేసీఆర్ ఎక్కడున్నారు..? మారుతారేమోనని చూశా.. కానీ, నన్నే సస్పెండ్ చేశారు. ఉద్యమకారులను పార్టీ నుంచి బయటకు పంపిన రోజే తాను మాట్లాడాల్సింది. కానీ, మాట్లాడలేదు.. ఇవాళ నాకు అదే జరిగింది. ఉద్యమంలో కొట్టినవారినే తీసుకొచ్చి పట్టం కట్టారు. వాళ్ల అనుచరులు మనవాళ్లను అణగతొక్కారు. ఉద్యమకారులను నామినేటెడ్ పోస్టులు ఇచ్చినా సరిపోయేది. కండువా వేసుకొని అప్పుడు పిచ్చొల్లలాగా తిరిగాం. ఆ పార్టీలో అమ్మతనం పోయింది, మమకారం పోయింది. అందుకే కేసీఆర్ మన కేసీఆర్ కాదు. మరబొమ్మ అయ్యారు అని కవిత వ్యాఖ్యానించారు.

# పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

## - తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం

## - పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు

అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

# టిఆర్ఎస్ ఆవిర్భావంతో బిఆర్ఎస్‌కు షాక్

## - తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన

హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో సమావేశం నిర్వహంచారు. ఈ మీటింగ్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు ‘తెలంగాణ రాష్ట్ర సేనగా అంటే టిఆర్ఎస్‌గా ప్రకటించారు. పార్టీ పేరు బిఆర్ఎస్‌కు షాక్‌కు గురి చేసింది. శనివారం ఉదయం కవిత సర్వ మత ప్రార్థనలు చేశారు. బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా బయల్దేరారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుని ఉదయం 10 గంటలకు పార్టీ పేరు ప్రకటించారు. అనంతరం.. పార్టీ జెండా విష్కరించారు. ఈ పార్టీ పేరు బీఆర్ఎస్‌ను బిగ్ షాక్‌కు గురి చేసింది. ఇదిలా ఉండగా.. పార్టీ ప్రకటించే సభా ప్రాంగణాన్ని తెలంగాణ కలలు ఉట్టిపడేలా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. వరంగల్ కాకతీయ కళా తోరణం ఆకృతిలో ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు ఫులే, ఆచార్య జయశంకర్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. ద్వారానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. బిఆర్ఎస్‌ను మళ్లీ టిఆర్ఎస్‌గా మార్చే ఆలోచన ఉందని ఇటీవలే ఓ సందర్భంలో కెటిఆర్ అన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ ఆవిర్భావంతో వారికి షాక్ తగిలినట్లు అయ్యింది. అంతేగాకుండా తండ్రిని, అన్నను ఆమె టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మమకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమూరు దగ్గర కుర్చీ వేసుకుని మరీ పనులు పూర్తి చేసేవారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఏం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకి మర్యాద ఇచ్చారా?. కేసీఆర్ మారిపోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డంపెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశానని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మాట్లాడితే సస్పెండ్ చేస్తారా?. అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కన పెట్టుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.

# అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

## - బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటన

కోల్‌కత,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)


పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను ’తలకిందులుగా వేలాడదీస్తాం’ అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు’ అని మమత అన్నారు. ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ’దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి. 29న ఆరంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే తలకిందులుగా వేలాడదీసి దారిలో పెడతాం’ అని అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ఈనెల 29న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావుకు ఘన నివాళి

## - మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**పోలవరం:ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పితృవియోగం చెందిన నేపథ్యంలో, ఎమ్మెల్యే బాలరాజు వారి నివాసానికి వెళ్లి మనోహర్‌ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, నాదెండ్ల భాస్కర్ రావు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. వారి మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని, ప్రజా సేవలో వారు చేసిన కృషి ఎన్నటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు. కోటికలపూడి గోవిందు (చినబాబు): జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, దుగ్గిన శ్రీనివాస్: స్థానిక నాయకులు, పూణెం ఆదిత్య: నాయకులు, మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు నాదెండ్ల భాస్కర్ రావు కి తమ నివాళులు అర్పించారు.





# డివైన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ పేరిట నకిలీ వ్యాపారం...

## - ప్రధాన నిందితురాలు థాకూర్ శివరంజనిబాయి అరెస్ట్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ నగదు మోసం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. “డివైన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ” పేరిట నకిలీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను పెట్టుబడులు పెట్టమని మోసం చేసిన కేసులో ప్రధాన నిందితురాలు థాకూర్ శివరంజనిబాయి ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్, ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశం నందు వివరాలు వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు అధిక లాభాలు (5% నుండి 20% వరకు) వస్తాయని చెప్పి బాధితులను నమ్మబలికి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు.

ప్రస్తుత కేసు వివరాలు:

Cr.No. 23/2026, U/Sec 420,409 IPC, Sec 5 of Telangana Protection of Depositors of Financial Establishment Act 1999 of PS Kagaznagar Town (₹1,08,00,000)

**నిందితుల వివరాలు:**

ఞా1. థాకూర్ కరణ్ సింగ్, తండ్రి పేరు శివ్ రతన్ సింగ్, నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (పరారీలో ఉన్నాడు)

ఞా2. థాకూర్ రతన్ సింగ్, తండ్రి పేరు థాకూర్ కరణ్ సింగ్, నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (పరారీలో ఉన్నాడు)

ఞా3. థాకూర్ రవీందర్ ఏ లడ్డూ సింగ్, తండ్రి పేరు థాకూర్ కరణ్ సింగ్, నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (పరారీలో ఉన్నాడు)

ఞా4. థాకూర్ శివ రంజిని బాయి, తండ్రి పేరు థాకూర్ కరణ్ సింగ్, నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (ప్రస్తుతం అరెస్ట్ చేయబడింది)

ఞా5. థాకూర్ రాణా సింగ్, తండ్రి పేరు థాకూర్ కరణ్ సింగ్, నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (పరారీలో ఉన్నాడు)

శివరంజని బాయి (ఞా4) వివరాలు:

ఞా4. థాకూర్ శివ రంజిని బాయి, తండ్రి పేరు థాకూర్ కరణ్ సింగ్,



నివాసం: ఇల్లు నెం. 12-1-1378, శాంతినగర్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో, నార్త్ లాలగూడ, సికింద్రాబాద్. (ప్రస్తుతం అరెస్ట్ చేయబడింది)

ఇతర కేసులు:

జతీ.చీశీ. 77/2026 (ౡా కాగజ్‌నగర్ టౌన్) రూ.17,00,000/-

Cr.No. 08/2026 (ౡా పెంచికల్‌పేట్) రూ.10,00,000/-

Cr.No. 80/2024 (PS (సెక్షన్లు 406, 420 (31,00,000)

జతీ.చీశీ. 175/2024 (జజూ హైదరాబాద్) (దీచీూ సెక్షన్లు 318(4), 316(2), 61(2), 351(2) తీ/ష 3(5) (1,25,75,000)

పై కేసులతో కలిపి నిందితులు కోట్ల రూపాయల మోసాలకు పాల్పడ్డట్లు వెల్లడైంది.

24.04.2026న సికింద్రాబాద్‌లో నిందితురాలు థాకూర్ శివరంజని బాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కోరారు. మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

నిందితులపై గతంలో ఆగష్టు 2021 నుండి జనవరి 2023 వరకు మధ్యకాలంలో కాగజ్ నగర్ పట్టణంలో ఉంటూ ప్రజలను నమ్మబలికి మోసం చేసి పారిపోయారు.

ఇప్పటివరకు ముగ్గురు ఫిర్యాదారులు కూడా నిందితుల పైన ఫిర్యాదు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

ఈ కేసుకు సంబంధించి నిందితురాలిని పట్టుకోవడంలో కృషి చేసిన కాగజ్ నగర్ డిఎస్పి వాహిదుద్దీన్, కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్సై రాజు, మహిళా కానిస్టేబుల్స్ లక్ష్మి, జోష్ణ, బ్లెస్సి, శమీనా, కానిస్టేబుల్ విజయ్ లను ఎస్పి అభినందించారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశువైద్యుల పాత్ర ఎంతో కీలకం

## - పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.కోటి లింగరాజు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్)**

రైతు కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చే పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో కీలకమని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.కోటి లింగరాజు అన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెంటపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశు వైద్యంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను పశువైద్యులు అవగాహన చేసుకుని వాటిని అనుసరించాలని సూచించారు. పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని వివరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పశువైద్యాదికారులు తమ అనుభవాలను పంచుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పశువైద్యాధికారి డాక్టర్ పి.మహేష్ వివరించారు. సభ్యులకు ఐడి కార్డులు పంపిణీతో పాటు చిన్నారులకు లక్కీ డీప్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు ఎల్.కె.సుధాకర్, . ఎస్ కె.జవహర్ హుస్సేన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.మహేష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ కె.భార్గవి సత్య, కోశాధికారి డాక్టర్ పి.వరప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ జి.రవికాంత్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి.సంపత్ కుమారి, పశుసంవర్ధక శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సుధీర్ బాబు, ఇంకా పలువురు వెటర్నరీ డాక్టర్లు, పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# 26 నుండి జరిగే స్వీయ గణన ను సద్వినియోగం చేసుకోవాలి

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

జనగణన ప్రక్రియలో భాగంగా ఈనెల 26 నుండి ప్రారంభమవుతున్న స్వీయ గణన అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో, జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు, జన గణన-2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణనపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ ప్రక్రియ ను ఆన్‌లైన్ ద్వారా లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చన్నారు.

స్వీయ గణన కోసం ముందుగా ష్ట్రజూం://ఎవ.ఎవఅంబం.గ్రశీఙ.అఅ-ల లింక్‌ను ఓపెన్ చేసి, “హవశ్రీట జుఅబఎవత్రీఫ్‌అశీఅ ఫాశీస్త్రఱఅ” వద్ద తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసి, క్యాప్చా నమోదు చేసి “ఎవతీఱటఎ & ూతీశీషవవస” పై క్లిక్ చేయాలని తెలిపారు. అనంతరం కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి, వచ్చిన ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలని సూచించారు. లాగిన్ అయిన తరువాత జిల్లా, గ్రామం, పిన్‌కోడ్ వంటి వివరాలను నమోదు చేసి, గూగుల్ మ్యాప్ ద్వారా తమ నివాస స్థలాన్ని గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. కుటుంబానికి సంబంధించిన సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాల్సి



ఉంటుందని చెప్పారు. అన్ని వివరాలు నమోదు చేసిన తరువాత వాటిని మరోసారి పరిశీలించి సమర్పించవచ్చని తెలిపారు. సమర్పణ అనంతరం 11 అంకెల ఐడి నెంబర్ జనరేట్ అవుతుందని, ఆ ఐడిని భద్ర పరచుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడి నెంబర్ చూపించి నట్లయితే, వారు ధృవీకరించి ఫైనల్ చేస్తారని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంతయినా ఒరిజినల్.. ఒరిజినలే

కవిత పార్టీపై బిఆర్ఎస్ సెటైర్లు

# అసలు ఒరిజినలే లేదుగా అంటూ టిఆర్ఎస్ ప్రతిదాడి

**హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

కవిత పార్టీపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన బీఆర్ఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లేరీ ఫొటోలు షేర్ చేసింది బీఆర్ఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆర్ఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆర్ఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆర్ఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.

# మే డే నుండి ఉపాధి పని హక్కుల పరిరక్షణ యాత్ర

## - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్!.

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

మే డే నుండి జూన్ 16 జాతీయ గృహ కార్మికుల దినోత్సవం వరకు ఉపాధి హామీ పని హక్కుల పరిరక్షణ యాత్ర చేపట్టనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ తెలిపారు. శనివారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న పని హక్కులను పాలకులు హరిస్తున్నారన్నారు. గత 20 ఏండ్లుగా అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పని హక్కులను కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న విబి గ్రాంజి చట్టం పని హక్కులను కాలరాసి వర్క్ హాలిడేను ప్రకటిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలు సంవత్సరం లో ఎప్పుడైనా వంద రోజులు పని చేసుకునే హక్కును తొలగించి 60 రోజులపాటు పని ఇవ్వమని జిరామ్ జి చట్టంలో తెలిపారు. పేరుకు పని దినాలను 125 రోజులకు పెంచుతున్నట్లు చెబుతున్నప్పటికీ నిధులను కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై భారాన్ని మోపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పని హక్కులను అమలు చేయకుండా పెద్ద కుట్ర జరుగుతుందని ఆరోపించారు. స్థానిక గ్రామ పంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఆమోదించిన పనులకు బదులు కేంద్ర ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రాంతంలో పనులకు నోటిఫికేషన్ ఇస్తేనే పనులు చూపుతారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండా రాజ్యాంగ వ్యతిరేకమైన వీ బి గ్రామ్ జీ



చట్టాన్ని అమలు చేయబోతున్నారని ఆరోపించారు. వి బి గ్రాంజి చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని శంకర్ డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, కవి రచయిత, గాయకుడు గొల్కొండ బిక్షపతి, మానవ హక్కుల వేదిక సామాజిక కార్యకర్తలు రోహిత్, హరికృష్ణ నాయకులు పడుగుల నర్సన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతా

## - గన్‌పార్క్ వద్ద అమరులకు కవిత నివాళి

హైదరాబాద్,ఏప్రిల్25( నేషనలిస్ట్ వాయిస్)

చ్చితంగా ముఖ్యమంత్రి అయ్యి తీరుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణలో కొత్త విప్లవం మొదలైందని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఇవాళ పార్టీ ఆవిర్భావం సందర్భంగా.. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ సభ ఏర్పాటు చేశారు. ఆవిర్భావ సభకు ర్యాలీగా వెళ్తున్న కవితను మీడియా ప్రశ్నించగా.. ఈ మేరకు సమాధానమిచ్చారు. అంతకుముందు ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత.. తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గన్‌పార్కు వద్దకు చేరుకొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అక్కడి నుంచి మునీరాబాద్‌కు ర్యాలీగా బయల్దేరారు.

# ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతా

## - ఎపిలో పలు చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్

## - బారులు తీరిన వాహనదారులు

## - పెట్రోల్, జీజిల్ కోసం అగచాట్లు

అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాల్లో అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో ఇంధనం కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని సమాచారం. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోవడంతో వాహనదారులు బంకుల వద్ద నిరాశగా వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల బంక్ సిబ్బందితో వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా ఆయిల్ కంపెనీలు అప్పు ప్రతిపాదికన ఇంధన సరఫరాను నిలిపివేయడమేనని తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు చెల్లించిన తర్వాతే సరఫరా పునరుద్ధరిస్తామని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్లు సమాచారం. పాత బకాయిల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందని తెలుస్తోంది. ఇక నష్టాలు, పరిశ్రమల్లో వినియోగం తగ్గుదల కూడా సరఫరాపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కొండపల్లి పారిశ్రామిక వాడ సమీపంలో భారీ సంఖ్యలో ట్యాంకర్లు నిలిచిపోయాయి. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ట్యాంకర్లు స్టాండ్‌స్టిల్‌లో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు కూడా సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన సంక్షోభంపై నిన్న విజయవాడలో సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఏపీ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. చర్చలు సఫలమయ్యాయని, నిరంతర సరఫరా కొనసాగుతుందని ఆయిల్ కంపెనీలు తెలిపినట్లు డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే సమావేశం తర్వాత కూడా పలు బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. సమస్యను వెంటనే పరిష్కరించి సాధారణ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పలు పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం వినియోగదారులు, రైతులు, వాహనదారులు టిన్నులతో బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వరి పంట కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రైతులు వరి కోత యంత్రాల సహాయంతో పంట మాసూళ్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే కోత యంత్రాలకు అవసరమైన డీజిల్ బంకుల్లో అందుబాటులో లేకపోవడంతో కోత పనులు అంతరాయం కలుగుతున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని నేపథ్యంలో రైతులు పండించిన పంటను ఎలాగైనా కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో డీజిల్ కొరత మరింత ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసిన రైతులు వరి కోత కోసం యంత్రాలపై ఆధారపడుతున్నారు. ఇప్పుడు వాటికి ఇంధనం దొరకకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ వైద్యులు మంచి వైద్యసేవలు అందించి రోగులలో నమ్మకాన్ని పెంపొందించు కోవాలి



- నిరుపేద రోగులు ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ పై నమ్మకం పెరిగేలా మెరుగైన వైద్య సేవలందించాలి.
- అన్ని డెలివరీలు ప్రభుత్వ హాస్పిటల్ లో జరగాలి, సుఖప్రసవాలకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి.
- కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



ఏలూరు:ఏప్రియల్ 25( నేషనలిస్ట్ వాయిస్ )

కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జనరల్ ఓపి, రక్త పరీక్ష గది, ఎముకల ఓపి, ఓపీ రిజిస్ట్రేషన్, స్త్రీలు వార్డు, పురుషులు వార్డు, బ్లడ్ బ్యాంకు, తదితర వార్డులు పరిశీలించి పేషెంట్లు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వైద్యసేవలుపై అభిప్రాయాలు తెలుసుకుని, జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. 50 పడకల హాస్పటల్ పనిచేసే వారి వివరాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటరు ప్రగతి సూచిక బోర్డులను పరిశీలించి వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూజి ప్రభుత్వ వైద్యులు మంచి వైద్యసేవలు అందించి రోగులలో నమ్మకాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. నిరుపేద రోగులు ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్ళకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ లో మంచి సర్వీసులు అందించాలని సూచించారు. అన్ని డెలివరీలు ప్రభుత్వ హాస్పిటల్ లో జరగాలని, సుఖప్రసవాలకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలని అన్నారు. అనారోగ్య కారణాలతో అప్పులు బారిన పడి కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోకుండా సమాజంలో నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎంతోజి ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ లో స్నేహ పూర్వకమైన వైద్యసేవలు అందించి అందరీ మన్ననలు పొందాలన్నారు.

మన దగ్గరకు వచ్చిన కేసులను వేరే హాస్పటల్ కు పంపించకుండా మన హాస్పిటల్ లో పూర్తి వైద్యసేవలు అందించి వారిని తిరిగి చిరునవ్వుతో ఇంటికి పంపించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండి, హాస్పటల్లో సమయపాలన పాటించాలని అప్పుడే ప్రజలకు మన వైద్యసేవలు పట్ల నమ్మకం, గౌరవం కలుగుతుందన్నారు. తద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. హాస్పిటల్ లో స్కానింగు సెంటరు రేడియాలజిస్ట్ పోస్టు, ఒక వైద్యుని పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటానని అన్నారు.

ఈ తనిఖీలో ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, హాస్పిటల్ సూపర్డెంటు డా.కె.శ్వేత, వైద్యులు, ఏఎన్ యంలు, వైద్యసిబ్బంది, పేషెంట్లు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నార.

# అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

## - గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

## - ఈగిల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు

## - ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. గంజాయి పెంపకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహాలోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలిగారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తున్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు వేల డ్రగ్స్ కేసులు ఉన్నాయని.. అవి ట్రయిల్‌లో ఉన్నాయని గణాంకాలతో సహా డీజీపీ వివరించారు.

# నేడు వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న తాడేపల్లిగూడెం పట్టణంలోని ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని నిర్వాహకులు శనివారం తెలిపారు. ఉదయం పది గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, అన్న సంతర్పణ, సాయంత్రం పవళింపు సేవ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తాడేపల్లిగూడెం శ్రీహరి వైశ్య సంఘం, వాసవి క్లబ్ లు సంయుక్తంగా తొమ్మిది గంటలకు ఆలయం నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని వివరించారు.



# వేసవిలో నీటి ఎద్దడికి చెక్: పాశ్చానగరం పంచాయతీలో త్రాగునీటి సమస్య పరిష్కారం









**లింగపాలెం:ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్ )**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం పాశ్చానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీకాకొల్లువారిగూడెం, తాళ్ళూరివారిగూడెం గ్రామాల్లో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్యకు అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణ పరిష్కారం చూపారు. ఎండల తీవ్రత దృష్ట్యా నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన నాయకులు, అధికారులు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టారు. తక్షణమే స్పందించిన అధికారులు, నాయకులు లింగపాలెం ఎంపీడీఓ మరియు పాశ్చానగరం ప్రత్యేక అధికారి కందుల వాణి, కే.గోకవరం పాక్స్ డైరెక్టర్ తొమ్మండ్రు రవితేజ, మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యర్రగొర్ల ఉదయ్ కిరణ్ లు చొరవ తీసుకొని సమస్యను పరిశీలించారు. నీటి సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ సమస్య ఆటంకం కావడంతో, సుమారు 500 మీటర్ల కేబుల్ వైర్ మరియు ప్యానల్ బోర్డును అప్పటికప్పుడు రప్పించారు.రైతు సహకారంతో నీటి సరఫరా గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు స్థానిక రైతు అనుమోలు సత్యనారాయణ తమ కరెంటు సర్వీసు నుండి విద్యుత్ వాడుకోవడానికి అంగీకరించారు. ఆయన సహకారంతో కేబుల్ వైర్ లాగి, త్రాగునీటి పంపిణీని సక్రమంగా పునరుద్ధరించారు. ఈ సందర్భంగా పాక్స్ డైరెక్టర్ రవితేజ, టీడీపీ అధ్యక్షులు ఉదయ్ కిరణ్, కార్యదర్శి అబ్బదసరి వీరాస్వామి మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నేముకూరి గంగరాజు, యర్రగొర్ల సత్యనారాయణ, దొండపాటి నాగేశ్వరావు, నారపము బుడ్డియ్య పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం నుండి పంచాయతీ కార్యదర్శి బి. రవీంద్ర నాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జగదీష్, పంచాయతీ గుమస్తా మధు, మరియు ట్యాంక్ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు. సకాలంలో స్పందించి నీటి సమస్యను తీర్చినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగనన్న లే ఔట్ పేరుతో భారీ అవినీతి

## నివాస యోగ్యం కాని భూములు కొని నొక్కేశారు

## కర్రగ్రహారం లే ఔట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు

**మచిలీపట్నం,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

వైసీపీ హయాంలో జగనన్న లే అవుట్ పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. నివాస యోగ్యం లేని, సముద్ర తీర భూములను కొనుగోలు చేసి పెద్దఎత్తున కమిషన్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో నివాస యోగ్యం లేని స్థలాలను పేదలకు కేటాయించారని.. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆగ్రహించారు. వైసీపీ హయాంలో మచిలీపట్నంలోని కరగ్రహారం గ్రామంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసింది. 300 ఎకరాల్లో జగనన్న లే అవుట్‌ను ఏర్పాటు చేసి 16వేల ఇళ్ల స్థలాలు కేటాయించింది. కనీస సౌకర్యాలు లేకపోవటంతో ఇళ్ల నిర్మాణాలకు లబ్దిదారులు ముందుకు రావడం లేదన్నారు. శనివారం ఆ కాలనీలో పర్యటించి వసతులు, సౌకర్యాలను మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. సెంటు స్థలంలో నిర్మించిన ఇళ్లకు వెళ్లి లబ్దిదారులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. కనీస వసతులు లేవని మంత్రి వద్ద లబ్దిదారులు వాపోయారు. చౌడు భూములు కావడంతో పెద్ద మొత్తంలో నిర్మాణ వ్యయమైందని లబ్దిదారులు తెలిపారు. ఈ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిర్మాణాల కోసం ముందుకు రాకపోతే ఆ స్థలాలను వెంటనే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జగన్ హయాంలో ఈ కాలనీని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇళ్ల నిర్మాణాల కోసం లబ్దిదారులు ముందుకు రాలేదని మంత్రి చెప్పుకొచ్చారు. రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో సౌకర్యాల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కాలనీలో కనీస వసతుల కల్పనకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ కాలనీలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.





# న్యాయవాదులు వృత్తితోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## - జిల్లా జడ్జి ఎస్.కె సికిందర్ భాషా

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్)**

న్యాయవాదులు వృత్తితో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా జడ్జి ఎస్.కె సికిందర్ భాషా సూచించారు. తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో

శనివారం విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిధిగా హాజరైన

జిల్లా జడ్జి సికిందర్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు పని ఒత్తిడి కారణంగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించకపోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన వైద్యం పొందితే పూర్తి ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



కొవ్వూరి అప్పిరెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో న్యాయవాదులకు ఎంతో మేలు జరుగుతుందని,

న్యాయవాదుల కుటుంబాలు తప్పని సరిగా ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని వివరించారు. ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డా. వై. రమేష్ మాట్లాడుతూ

న్యాయవాదులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామంతోపాటు సరైన ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ, అవసరమైన పరీక్షలు, చికిత్సలు మరియు శస్త్రచికిత్సలు అందిస్తున్నామని వివరించారు. ఎపిపి కుసులూరి శివరామకృష్ణ,

ఏ జి పి ఇర్లపాటి మోషే, ఆర్ఎంపీ



రాష్ట్ర అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ బాజి,

పిఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర చైర్మన్ ఎస్.కోటేశ్వరరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.. ప్రముఖ వైద్యులు డా. వై. రమేష్ (కార్డియాలజిస్ట్), డా. అచ్యుత బాబు ఆధ్వర్యంలో 2ఙ ఎకో స్కానింగ్, కిడ్నీ, ప్రోస్టేట్ , ఇతర అవయవాలకు సంబంధించిన స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సల కోసం విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ కు సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్, కోశాధికారి కే కనకదుర్గ మహాలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ పి ప్రవీణ్ ప్రకాష్, ఎం శ్రీనుబాబు,

యురాజేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు తెన్నేటి జగ్జీవన్, డి.సురేష్ కుమార్, ఎం.సౌదామిని, బి.ఝాన్సీ రాణి, బురిడి శ్రీనివాస్,

టి.లోకేష్, ఎస్వి రామకృష్ణ, ఏపీపీ కుసులూరు శివరామకృష్ణ, ఏజిపి పీర్లపాటి మోషే, న్యాయవాదులు ఉన్నమట్ల లక్ష్మీనారాయణ, ముళ్ళపూడి శ్రీనివాసరావు, ముప్పిడి

సురేష్ రెడ్డి, కూనిరెడ్డి శ్రీనివాస్, డిఎన్ఎస్ రవిప్రసాద్, ఎడవల్లి మణికంఠ, తేజ ,చెప్పులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో సిట్ ముమ్మర దర్యాప్తు

## - హైదరాబాద్‌లో మాజీమంత్రి కారుమూరి విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావును సిట్ అధికారులు శనివారం హైదరాబాద్‌లో విచారించారు. నాలుగు గంటల పాటు కారుమూరిని విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. కారుమూరిని ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు విచారించారు. మద్యం రవాణా టెండర్ల జారీలో కారుమూరి పాత్రపై సిట్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిట్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుని విచారించామని తెలిపారు. ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే ఉండటంతో చట్టప్రకారం ఆయన కోరిన చోటే విచారించామని వెల్లడించారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశామని సిట్ ఎస్పీ చెప్పుకొచ్చారు. విచారణకు ఆయన సహకరించారని.. అవసరమైతే మరోసారి విచారిస్తామని తెలిపారు. మద్యం రవాణా, టెండర్లు సబ్ కాంట్రాక్టుల అవకతవకల విషయంలో కారుమూరిపై, ఆయన కుమారుడిపై కేసు నమోదైందని చెప్పారు. మద్యం రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.200 నుంచి రూ. 250 కోట్ల వరకు గండి కొట్టినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కారుమూరి కుమారుడు సునీల్‌ను సిట్ కార్యాలయంలోనే విచారిస్తామని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం సిట్ ముందు ఆయన కుమారుడు విచారణకు హాజరు కావాలని సూచించారు. అనారోగ్య కారణాలతో సునీల్ సమయం కోరారని.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిట్ ఎస్పీ పేర్కొన్నారు.

# దాతల పేరు శాశ్వతంగా నిలుస్తుంది

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్)**

దానధర్మాలు చేసే దాతల పేర్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, దాతృత్వమనేది ఎంతో గొప్ప వ్యక్తిత్వమని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలంలోని పెంటపాడు గ్రామంలో కొవ్వూరి లక్ష్మణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన అపరకర్మల మండపం, స్నానాలరేవులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధులు రూ 50,000 రూపాయలు కొవ్వూరి లక్ష్మారెడ్డికి అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా, దాతల సహకారంతో సుమారు రూ 13 లక్షల రూపాయల వ్యయంతో ఈ నిర్మాణం చేపట్టడం అభినంద నీయమని కొనియాడారు. పిఫోర్ లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రథమ స్థానం సాధించేందుకు సహకరించిన దాతలు, మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ కార్యక్రమంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మనిషి మరణానంతరం కూడా నిలిచి ఉండేది దానధర్మా లేనని,ఈ విషయాన్ని గ్రహించి దానగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ



అభివృద్ధికి కృషి చేస్తున్న పెంటపాడు గ్రామ రాజకీయ నాయకుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్, పుల్ల బాబి, కసిరెడ్డి మధులత, ద్వారపూడి సాయి రెడ్డి, వేణు రెడ్డి, కిలపర్తి వెంకట్రావువు, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, కొనగల హరినాథ్, నాగేందర్ రెడ్డి, అంజిరెడ్డి, కన్నయ్య, భాస్కర్ రెడ్డి, చామన సురేష్, శ్రీనివాస్, వర్తనపల్లి కాశి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ అన్నారు. శనివారం లస్కర్ సింగారంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు సఖి వన్ స్టాప్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ఐదు రకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, వైద్య, పోలీస్, తాత్కాలిక వసతి ఇలా ఐదు రకాల సేవలు గురించి వివరించారు సఖి సెంటర్ 24 గంటలు పనిచేస్తుందని సమస్య ఉన్న మహిళలు 181 మహిళ హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ నెంబర్ 1098, 0870-2452112 ,7382983088 అను నెంబర్ల కు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సఖి కేసు వర్కర్ అనూష తదితరులు పాల్గొన్నారు.







ఉచిత విద్య వైద్యం ఉచ్చరించడానికి కూడా మనసు ఒప్పని పార్టీల మధ్య తెలంగాణ రాష్ట్ర సేన అధినేత్రి

# కవిత ప్రకటన కనువిప్పు కలిగిస్తే బాగుంటుంది.

## - అదే సందర్భంలో కంటి తుడుపు చర్యగా మిగిలిపోతే ప్రజలు అస్తిత్వంకోసం పోరాటానికి వెనుకాడరు...

"సాధించిన దానితో తృప్తిని చెంది అదే విజయం అనుకుంటే పొరపాటోయీ " అని శ్రీ శ్రీ తన సినీ గీతంలో కర్తవ్యాలను గురించి హెచ్చరించిన సందర్భం ప్రజలకు మాత్రమే కాదు పాలకులకు కూడా వర్తిస్తుందనుకుంటే మంచిది. విద్యా రంగానికి పరిమితమై మాట్లాడుకుంటే 1966 లో కొఠారి కమిషన్ చేసిన సూచన కామన్ స్కూలు విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సమానత్వాన్ని సాధించడానికి కృషి చేయాలని హెచ్చరిస్తే అంతరాల భారతాన్ని అలాగే కొనసాగించాలనే కుట్రతో అంతరాల విద్య వైద్యాన్ని అమలు చేస్తున్నారు పాలకులు. ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థ స్థాయికి చేరుకున్నదని గర్వంగా చెబుతున్నటువంటి పాలకులు భారతదేశశీ ప్రస్తుతము ఐఎంఎఫ్ నివేదిక ప్రకారంగా పొ రుగున ఉన్న శ్రీలంక, మాల్దీవుల కంటే కూడా తలసరి ఆదాయంలో తక్కువగా ఉండడాన్ని ఎలా సమర్థించుకుంటారు ?నివేదికలతో పాటు పాలకుల యొక్క చిత్తశుద్ధి సామాజిక బాధ్యత ఎక్కడైతే ఉంటుందో వారు అంకితభావంతో ప్రజల కోసం పనిచేసిన సందర్భాలు ముఖ్యంగా విద్యా వైద్య రంగాలలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను మనం కొంతవరకు చూడవచ్చు. ముఖ్యంగా విద్య (25%) విషయంలో ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీప్రభుత్వం చేసిన విశేష కృషి కేంద్ర ప్రభుత్వంతో సహా అందరికీ ఆదర్శప్రాయమే. ఇక విద్యారంగంలో కేరళ ప్రభుత్వం కూడా తన బడ్జెట్లో 24% కేటాయించడం ద్వారా తనదైన శైలిలో కొనసాగుతున్నది. అంతెందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ప్రభుత్వాలు విద్యకు 17% కేటాయిస్తే బంగారు తెలంగాణ పేరుతో ఆడంబరాలు పలికిన టిఆర్ఎస్ తన హయాంలో ఏడు శాతానికి మించలేదు. ఇటీవల వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 8 శాతానికి చేరువలో ఉన్నదంటే వీళ్ళ అంకితభావం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. కేజ్రీ వాల్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో విద్య వైద్యం ప్రమాణాలు సాధించడంతోపాటు ప్రైవేట్ రంగంలోని విద్యార్థులని ప్రభుత్వ పాఠశాలల్లోకి ఆకర్షించిన తీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయులకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పించి ప్రతి పాఠశాలలో ఆరోగ్య సిబ్బందిని నియమించడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్య సేవలను అందించిన తీరు చిరకాలం గుర్తుండిపోతుంది. ఆ విధానాన్ని కేంద్ర రాష్ట్రాలు ఆచరిస్తే మంచిది. ఆ అంకిత భావం ఉంటే కదా!

## ఏనాడు ప్రస్తావించని రాజకీయ పార్టీలు

కేంద్ర ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఆ ప్రభుత్వాలకు నాయకత్వం వహించిన వివిధ రాజకీయ పార్టీలు పాలనలోనూ తమ రాజకీయ పార్టీల విధాన ప్రకటనలోనూ ఏనాడు కూడా ఉచిత విద్య వైద్యం ప్రస్తావించి అమలు చేసిన దాఖలా లేదు. అంతెందుకు కనీసం ప్రకటన వరకు కూడా పరిమితం కావడానికి మనసొప్పనటువంటి రాజకీయ పార్టీల కుట్ర, ప్రజలు బ్రతికి పోతారేమోనన్నా అసూయ, చైతన్యవంతులైతే తమ మను గడకే ముప్పు వస్తుందన్న లో పాయకారి విధానం బహుశా అమలు చేయకపోవడానికి కారణాలు కావచ్చు. ఇదే విషయాన్ని ప్రస్తావించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" విద్యా వైద్యం సామాజిక న్యాయం ముఖ్యంగా పేద మధ్యతరగతి సంపన్న వర్గాలతో అందరికీ అందుబాటులో ఉండాలి .విద్యతో చైతన్యం వైద్యంతో ఆరోగ్యం పుని కి పుచ్చుకొని దేశ భవిష్యత్తుకు ఈ దేశ ప్రజలు వెలుగు రేఖలు కావాలని" అంబేద్కర్ ఆశిస్తే అదే సందర్భంలో ప్రజల చైతన్యాన్ని పాలకులు ఎప్పుడు అర్థం చేసుకోరు అంగీకరించరు కనుక ఆ ప్రయత్నాన్ని కొనసాగించరు అని కూడా తన ప్రశ్నకు తానే సమాధానమిచ్చుకోవడం అంటే పాలకుల కుటిల బుద్ధిని ముందుగానే ఊహించడమే కదా.! ఈ పరిస్థితుల కారణంగానే భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా తన విధాన ప్రకటనలో ఎన్నికల సమయంలోనూ ప్రభుత్వ చట్టసభల లోను విద్యా వైద్యం పట్ల స్పష్టమైన వైఖరిని అవలంబించి ప్రభుత్వ రంగంలో నాణ్యతతో కొనసాగిస్తామని ఏనాడు కూడా ప్రకటించకపోవడం నిజంగా విడ్డూరం.

## తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ప్రకటన

మరి టిఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సేన కవిత గారి ఆధ్వర్యంలో 25 ఏప్రిల్ 2026 రోజున హైదరాబాద్ సమీపంలో ప్రారంభించబడినటువంటి పార్టీ సభలో మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో విద్యా వైద్యం కొనసాగుతాయి కానీ పేద వర్గాలు మధ్యతరగతి ప్రజలకు ఈ రెండింటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే భరించే నూతన విధానాన్ని అమలు చేస్తామని నాణ్యమైన దిశగా రెండు రంగాలను తీర్చిదిద్దు తా మని చేసిన ప్రకటన దశాబ్దాలుగా మనం కోల్పోయినటువంటి దీనస్థితికి అద్దం పడుతుంటే ఈ ప్రకటనలో ఆంతర్యం ఏమిటి? నిజంగా ఈ పార్టీ అధికారంలోకి వస్తుందా? వస్తే అమలు చేస్తుందా? అమలు చేయనప్పుడు అధికారంలోకి రానప్పుడు ప్రకటన చేసి ప్రయోజనం ఏమిటి? అనే సందేహం అందరికీ రావచ్చు. కానీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితిలో క్రియాశీలకంగా కొనసాగి ఆ పార్టీ నుండి వెలివేయబడి కొంత సైదాంతిక ఆలోచన, ప్రజా అవసరాల అనుభవం మేరకైనా ప్రధానమైన రెండు రంగాల పట్ల విధాన ప్రకటన చేస్తూ మాట్లాడిన తీరు దేశంలోని రాజకీయ పార్టీలకు గుణపాఠం అయితే బాగుంటుంది. అధికారంలోకి రావాలంటే, పరిపాలన చేపట్టాలంటే మొక్కుబడి పాలనతో ప్రజలు సర్దుకుపోరని తమ కనీసమైన రెండు రంగాల కోసం డిమాండ్ చేస్తారని ఆలోచన ఇంత వరదాకా పాలకులకు లేదు. ఎందుకంటే ప్రజల్లో ఆ చైతన్యం రాకుండా యాచకులుగా, బానిసలుగా దిగజార్చి ఉచితాలు తాయిలాలతో మభ్య పెట్టి తమ హక్కులను గుర్తించకుండా చేసిన పాలకుల విధానాలపై ఏనాడో తిరుగుబాటు రాక మానదు. ప్రధానమైన ఈ రెండు రంగాలకే పేదలు మధ్యతరగతి వర్గాలు తమ కనీసమైన ఆదాయంలో అగ్ర భాగం ఖర్చు పెడుతుంటే పేదలు మరీ పేదలుగా మారడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు అనేకం. ఇక ఉన్నత వర్గాలు మాత్రం ప్రైవేటు రంగాన్ని నిర్మించడం ప్రైవేట్ రంగంలో తన పిల్లలను చదివించడంతో పాటు ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారు. ఈ రెండు వర్గాల మధ్య వివక్షతను గుర్తించని పాలకవర్గాలు దశాబ్దాలుగా తమకు తోచిందే ఆటగా నిర్వహించిన కారణంగా ఈ దేశంలో వివక్షత, అణచి వేత, అంతరాలు, అసమానతలు, అవమానాలకు అంతులేకుండా పోయింది. నిజమైనటువంటి చిత్తశుద్ధి గల ప్రభుత్వాలు సమానత్వాన్ని సాధించడానికి రాజ్యాంగం ఇచ్చిన హామీని అమలు చేయడానికి పూనుకోవాల్సిన సందర్భంలో విద్యా వైద్యం ప్రమాణలుగా నిలబడతాయి. కానీ ఆ రెండు రంగాలకే నామమాత్రపు నిధులను కేటాయిస్తూ ప్రైవేటు వర్గాలను పెంచి పోషిస్తూ అసమ రాజ్యాన్ని పాలిస్తున్న వర్గాలకు కనువిప్పు కావాలంటే ఇలాంటి ప్రకటనలునిబద్ధత గల రాజకీయ పార్టీలు చేస్తే స్వాగతించవలసినదే. అధికారంలోకి వస్తుందా రాదా అనేది వేరే విషయం కానీ ఆ ఆలోచన రావడం, పార్టీ శ్రేణులకు సందేశం సంకేతం అందించడం, దాని ఆధారంగా ప్రజల్లో స్పృహను మేల్కొల్పడం అంటే ప్రస్తుత పాలకులను హెచ్చరించినట్లే. తమ ఉనికిని చాటుకోవాలంటే భవిష్యత్తులో విద్యా వైద్య రంగాలను పట్టించుకోకుంటే పాలకులకు దుర్గతే అని తెలుసుకుంటే మంచిది. పార్టీ ఆవిర్భావం సందర్భంగా కవిత గారు చేసినటువంటి ప్రకటన పేద మధ్యతరగతి వర్గాలకు కొంత ఊరట కల్పిస్తుంది. వాస్తవంగా ప్రభుత్వ రంగంలో విద్యా వైద్యాన్ని కొనసాగించాలి ప్రైవేట్ రంగశీ లో నిశేదించాలి ఎందుకంటే ఇది సేవా భావంతో కూడుకున్నది కనుక. ఆ స్పృహ చైతన్యం లేదా సత్తా లేకుంటే పాలకులు కనీసం పేద వర్గాలకు రెండు రంగాల పైన చేస్తున్న ఖర్చు నైనా ప్రభుత్వమే భరించడం ద్వారా నిజాయితీని సామాజిక బాధ్యతను చాటుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడైనా సమానత్వాన్ని ఓ మేరకు సాధించడానికి అవకాశం ఉంటుంది. సమానత్వ సాధనకు, వివక్షతను అంతం చేయడానికి, పేద వర్గాలకు ఊతమివ్వడానికి, విద్యా వైద్య రంగాలకు ప్రజలు చేస్తున్న ఖర్చులను ప్రభుత్వమే భరించడం ద్వారా తమ నిజాయితీని చాటుకోవడం ఇవ్వాలా ప్రతి రాజకీయ పార్టీ యొక్క విధాన ప్రకటన కావాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ గుర్తించకపోతే అంబేద్కర్ గారు హెచ్చరించినట్లు ఏనాడో ఒకనాడు చైతన్యవంతమైన ప్రజలు తమకు అనుకూల ప్రభుత్వాలను ఎన్నుకోవ డం కోసం ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను చిదిమి వేస్తారని చేసిన సూచన అర్థం చేసుకుంటే మంచిది.

# నేడు వాసవి మాత జయంతి వేడుకలు

**దేవరకద్ర : ఏప్రిల్ 25 ( నేషనలిస్ట్ వాయిస్)**

మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారము వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు కన్నయ్య, మహిళా అధ్యక్షురాలు మంజుల, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి జయంతి సందర్భంగా అర్చకులు హరి శంకర్ శర్మ, ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు గంగ పూజా కార్యక్రమం జరుగును. తదుపరి ఉత్సవ మూర్తి అమ్మవారికి 108 కలశాలతో అమ్మవారికి అభిషేక కార్యక్రమం జరుగును. తదుపరి పంచామృతాలతో అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమం జరుగును. తదుపరి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరుగును. తదుపరి మధ్యాహ్నం 01:00 గంటలకు అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం జరుగును తదుపరి తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం 1:00 ఆర్యవైశ్యులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగును. సాయంత్రం 6 గంటలకు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం జరుగును. సాయంత్రం 7:00 గంటలకు దీపాలు ముట్టిచ్చే కార్యక్రమం ఏ ఏ గోత్రంల వారు ఎన్ని దీపాలు ముట్టిచ్చేది చెప్పు బడును. తదుపరి అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం జరుగును. తదుపరి మహా మంగళ హారతి కార్యక్రమం జరుగును. తదుపరి అమ్మవారికి ఉయ్యాల సేవ కార్యక్రమం జరుగును తదుపరి తీర్థ ప్రసాద వితరణ తదుపరి ఆర్యవైశ్యులందరికీ అల్పాహారం టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది కావున ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో పాలుపంచుకొని అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కాగలరని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్నయ్య, మహిళా అధ్యక్షురాలు మంజుల, కోరారు.



# రైతుల సంక్షేమంపైనే ప్రధాన ఫోకస్

**-మహాసభల్లో తీసుకున్న తీర్మానాలతో ఉద్యమాలు-తెలంగాణలో రైతు ఉద్యమాలే కీలకం**

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్-93 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం మూడవ మహాసభలు విజయవంతం అయ్యాయని ఈ మహాసభలలో తీసుకున్న పలు అంశాలు కర్తవ్యాలను రైతు సమస్యలపై భవిష్యత్తులో తెలంగాణలో రైతు ఉద్యమాలు చేసేందుకు తీర్మానం చేయడం జరిగిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్ లు స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో మూడు రోజులపాటు విజయ వంతంగా జరిగిన రాష్ట్ర మూడో మహాసభల ముగింపు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభ తీర్మానాలు, కార్యాచరణ విషయాలను వెల్లడించారు. ఈ మహాసభల్లో రైతాంగానికి సంబంధించిన 30 అంశాలను చర్చించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను రూపొందించి సక్రమంగా అమలు చేయాలని అవి శాస్త్రీయబద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన ఎరువులు పురుగు మందులు ఎరువులు వీటికి సంబంధించి సమస్యలు లేకుండా ఉండాలని తెలిపారు. సక్రమంగా సాగునీరు అందించాలన్నారు. ఎరువులు పురుగు మందులు ఇలాంటి అంశాలలో జరుగుతున్న లోపాన్ని సరిచేయాలని సరైన పద్ధతిలో ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి ధరణి చట్టాల్లో గతంలో వచ్చిన సమస్యలే పునరావతం అవుతున్న నేపథ్యంలో వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోడు సాగుదారులకు నాలుగు లక్షల ఎకరాలకు ప్రభుత్వం పట్టాలి ఇచ్చినప్పటికి ఇంతవరకు లబ్ధిదారులకు సేద్యం చేసుకోవడానికి వీలు కల్పించడం లేదు. వెంటనే లబ్ధిదారులకు భూమి చూపించి సేద్యం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు. ఆ నాలుగు లక్షల ఎకరాల లబ్ధిదారులకు రైతుబంధు అందజేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇంకా పోడు పట్టాలు ఇవ్వాల్సిన అర్హులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని రైతుబంధు అమలు చేసి సహకార రుణాలు అందజేయాలన్నారు. ఈ తీర్మానాలను అమలు చేయడం కోసం రానున్న రోజుల్లో కచ్చితంగా పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలు నిర్మించేందుకు తీర్మానాలు చేయడం జరిగింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం వలన భారత రైతంగం గురించి చర్చించడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ సభలు విజయవంతంగా జరిగాయి. రాబోయే మూడు సంవత్సరాల కాలం పాటు జరిగే పోరాటాలు ఉద్యమాలకు నూతన కమిటీ నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. 93 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికయింది. 29 మందితో నూతనంగా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రైతన్న ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించనున్నారు. ఈ మహాసభలు చివరి రోజు భవిష్యత్తులో తక్షణం రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసేందుకు సిద్ధమయ్యారు. మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన తరుణంలో కనీసం మద్దతు ధర రూ. 2400లు కేటాయించి వెంటనే కొనుగోలు చేయాలని, నిబంధన లేకుండా పండించిన పంట అంతా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమైన ప్రాంతాలలో వారి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈనెల 27వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలని సందర్శించి అక్కడ జరుగుతున్న అక్రమాలను అవినీతిని ఎండగట్టే విధంగా వినతి పత్రాలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు భరోసా ఎకరాకి ఎకరాకి కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ కానున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ కు కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు వాటన్నిటినీ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. సబ్సిడీ కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాల మీద రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ మహాసభలో కర్తవ్యాలుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు శోభన్, జూలకంటి రంగారెడ్డి, అన్నవరం సత్యనారాయణ, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీ రథసారధులు వీరే..

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్లో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు శనివారంతో విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, పీ.జంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, మాదినేని రమేష్, కందాల ప్రమీల, మల్లు నాగార్జున రెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, శెట్టి వెంకన్న,యం.శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, వర్ణ వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు..అన్నవరపు సత్యనారాయణ, బొంతు రాంబాబు, శీలం ఫకీరమ్మ, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవీందర్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాటూరి బాలరాజ్ గౌడ్, ఈసంపల్లి బాబు, వెంకటేష్, డి.బాల్ రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, వెంకట్ మావో, దుబ్బాక రాంచందర్, చందు నాయక్,కోశాధికారి మూడ్ శోభన్ ఎన్నికయ్యారు.



# అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలి

**-రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**

**-ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్):**

మహనీయుడు త్యాగధనుడు భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల చుట్టూ ఉన్నటువంటి ఫ్లెక్సీలను కోర్టింగులను రాజకీయ పార్టీ తోరణాలను తీసివేసి అది మహనీయుల ప్రాంగణంగా పరిరక్షించాలని భవిష్యత్తులో అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో శనివారం కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కు తన ఛాంబర్ లో వినతిపత్రం అందజేసి సంఘం తరఫున సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ పాత విగ్రహం పక్కన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ స్థలానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఆ స్థలమంతటిని మహనీయుల ప్రాంగణం అని అభివర్ణించి దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి గ్రీనరీని పెంచాలని సూచించారు. అక్కడ పెట్టిన ఫ్లెక్సీ ఓర్డింగ్స్లు బోర్డ్స్ ను మొత్తంగా తీసివేయాలన్నారు. సర్కిల్లో గల అంబేద్కర్ కాంస్య విగ్రహం చుట్టూతా ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టకుండా ఎటువంటి రాజకీయ పార్టీల తోరణాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తోరణాలు కట్టకుండా తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సర్కిల్లో విగ్రహం పైన లైటింగ్ ను పెట్టి తిరిగి కలర్స్ తో వాటర్ ఫౌంటెన్ ను పునరుద్ధరించాలని కోరారు. అక్కడ ఒక బోర్డును పాతి ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి రూపాయలు ఐదువేలు జరిమానా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పెడతామని హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు.

అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు తగినంత నిధులను కేటాయించి ప్రజాస్వామిక పద్ధతిలో తగిన నియమ నిబంధనలతో దానిని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారపు మధుసూదన్ చిన్ని, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్, పృధ్వి, దివాకర్, రాకేష్ తదితరులు ఉన్నారు.








# త్రాగునీటి సరఫరాపై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

**-క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి**

**నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్య పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25( నేషనలిస్ట్ వాయిస్):**




వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పిఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు. మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా..? ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ల్యాండ్ పూలింగ్ రైతులకు శుభవార్త

## -మే 1నుంచి రైతులకు కౌలు నిధులు జమ-మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి,ఏప్రిల్25 ( నేషనలిస్ట్ వాయిస్)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు ఏపీ మంత్రి నారాయణ శుభవార్త తెలిపారు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు మే 1వ తేదీ నుంచి కౌలు నిధులు జమ చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌ను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు శ్రవణ్ కుమార్, భాష్యం ప్రవీణ్, సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్లు భార్గవ తేజ, కార్తీక్, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్మార్వోలు హాజరయ్యారు. ఇంటర్ నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వేలైన్, రైల్వేస్టేషన్ కోసం 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఎంజాయ్‌మెంట్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ నిర్వహణ ఏజెన్సీలతో పలు కీలక అంశాలపై మంత్రి నారాయణ చర్చించారు. లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ఫ్రెష్‌వేస్ ఎ÷-లాంట్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి వ్యర్థాల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. ఎ÷-లాంట్ల ఏర్పాటుకు స్థలం ఇబ్బందిగా ఉన్న చోట కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ఆదేశించారు.



# సాయి సుదర్శన్ సెంచరీ చేసినా గుజరాత్ కు నిరాశే


డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ అదరగొడుతూ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సెంచరీతో విజృంభించినా కూడా గుజరాత్ టైటాన్స్‌కు నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, పడిక్కల్ వేగంగా చేసిన అర్ధ సెంచరీలతో మిగతా బ్యాటర్లు దూకుడుగా ఆడడంతో బెంగళూరు ఐదో విజయాన్ని సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్‌లలో 3 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్‌తో కలిసి సాయి సుదర్శన్ అదిరే ఆరంభమిచ్చారు. ఓపెనర్ సాయి సుదర్శన్(100) సంచలన ఇన్నింగ్స్ ఆడి సెంచరీ నమోదు చేశాడు. బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన సాయి శతకం బాట పట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(32)తో రాణించగా.. జోస్ బట్లర్(25) మెరిశాడు. జేసన్ హోల్డర్(23 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (19) కొన్ని షాట్లు ఆడడంతో గుజరాత్ భారీ స్కోర్ నమోదుచేసింది. పరుగులకు కళ్లెం వేసినా వికెట్లు తీయడంలో బెంగళూరు బౌలర్లు విఫలమయ్యారు. అతికష్టంగా మూడు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. గుజరాత్ విధించిన లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు వికెట్ల నష్టానికి 18.5 ఓవర్‌లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ (81) భారీ ఇన్నింగ్స్ ఆడగా.. పడిక్కల్ అదే స్థాయిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ నమోదు చేశాడు. 44 బంతుల్లో కోహ్లీ 81 పరుగులు చేయగా.. వాటిలో 8 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. జాకబ్ బెతెల్ 14 పరుగులకే ఔటయిన వేళ క్రీజులోకి వచ్చిన పడిక్కల్ 27 బంతుల్లో 55 పరుగులు చేసి ధనాధన్ అర్ధ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (8), జితేశ్ శర్మ (10), టిమ్ డేవిడ్ (10) కొంత స్కోర్ చేయగా.. ఆఖరులో కృనాల్ పాండ్యా భారీ షాట్లు ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు.బ్యాటర్లు చేసిన లక్ష్యాన్ని గుజరాత్ బౌలర్లు కాపాడలేకపోయారు. మొదట దూకుడుగా ప్రదర్శన కనబర్చినా ఆవగింజంతా అదృష్టం కూడా కలిసిరావడంలో బెంగళూరు ఓటమిపాలైంది. రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. జేసన్ హోల్డర్, సిరాజ్ తలా ఒక్కో వికెట్ తీశారు. 7 మ్యాచ్‌లు ఆడి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఏడు మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ టైటాన్స్ మూడు విజయాలు, 4 ఓటముల పాలైంది.

# సింధు కంటి పక్కన వింత పరికరం!?



ఇటీవల జరిగిన ఉబెర్ కప్ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కంటి పక్కన(కణత భాగంలో) ఓ స్టిక్కర్ లాంటి పరికరాన్ని ధరించి కనిపించింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఆ పరికరం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు అది ఏంటి? ఆటలో దానికి ఉన్న ప్రాముఖ్యత ఏంటనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. నిజానికి అది ఓ అత్యాధునిక పరికరం.. దీనిని 'టెంపుల్' అని పిలుస్తున్నారు. ఈ పరికరం అథ్లెట్ల మానసిక స్థితిని అంచనా వేయడానికి రూపొందించబడింది. ఇది ప్రధానంగా మెదడులోని రక్త ప్రసరణను, ఆలోచనల తీవ్రతను, ఏకాగ్రత స్థాయిలను ట్రాక్ చేస్తుంది. ఆట సమయంలో క్రీడాకారులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారు? వారు ఏ సమయంలో అత్యంత ఏకాగ్రతతో ఉన్నారు? వంటి అంశాలను ఈ పరికరం డేటా రూపంలో విశ్లేషిస్తుంది. అథ్లెట్ల 'మెంటల్ స్టేటస్'ను అర్థం చేసుకోవడం ద్వారా వారి ప్రదర్శనను మరింత మెరుగుపరచడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ వెనుక ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నారు. జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ టీమ్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఓ రకంగా చెప్పాలంటే.. స్పోర్ట్స్ టెక్నాలజీలో ఇదొక కొత్త విప్లవం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ 'టెంపుల్' పరికరం ఇంకా టెస్టింగ్ దశలోనే ఉంది. ఓ అంతర్జాతీయ మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని మొదటిసారిగా పీవీ సింధుపై పరీక్షించారు. మైదానంలో ఆటగాళ్ల మెదడు ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఈ డేటా కోచ్‌లకు, శాస్త్రవేత్తలకు ఎంతో కీలకం కానుంది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ క్రీడా ప్రపంచంలో మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# లుంగి ఎంగిడి తలకు తీవ్ర గాయం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్(ఐజ) పేసర్ లుంగి ఎంగిడి తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ అందుకునే క్రమంలో వెనక్కి పడిపోయిన లుంగి ఎంగిడి తలకు తీవ్ర గాయమైంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతన్ని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. లుంగి ఎంగిడి మెడ భాగంలో తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఫిజియో మాటలకు ఎంగిడి స్పందించినా.. లేవలేకపోయాడు.పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా అక్షర్ పటేల్ వేసిన మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని ప్రియాన్ష్ ఆర్య భారీ షాట్ ఆడగా.. మిస్ టైమ్ అయిన బంతి మిడాఫ్ దిశగా గాల్లోకి లేచింది. అక్కడే ఫీల్డింగ్ చేసిన లుంగి ఎంగిడి వెనక్కి పరుగెత్తుతూ క్యాచ్ అందుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బంతిని అంచనా వేయడంలో విఫలమై వెనక్కి పడిపోయాడు. దాంతో అతని తల నేలకు బలంగా తాకింది. ఈ గాయం ధాటికి అలానే పడిపోయిన ఎంగిడి నొప్పితో విలవిలలాడాడు. ఫిజియో వచ్చి గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అంబులెన్స్‌ను మైదానంలోకి రప్పించి ఆసుపత్రికి తరలించాడు. ఈ అనూహ్య ఘటన అందర్నీ భయభ్రాంతులకు గురి చేసింది. ఆటకు కూడా అంతరాయం కలిగింది. ఎంగిడి స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా దుష్మంత చమీరా బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 264 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(67 బంతుల్లో 16 ఫోర్లు, 9 సిక్స్‌లతో 152 నాటౌట్) అజేయ శతకంతో రాణించగా.. నితీష్ రాణా(44 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 91) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, జేవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.



# 36 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ

క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒక 15 ఏళ్ల బాలుడు విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో వైభవ్ బ్యాటింగ్ చూస్తుంటే మైదానంలో పరుగుల వరద పారిందని చెప్పవచ్చు. టాస్ గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసిన ఇతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. అంటే దాదాపు 92 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే రావడం గమనార్హం.అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న సన్‌రైజర్స్ బౌలర్లను ఈ చిన్న కుర్రాడు గల్లీ క్రికెట్ రేంజ్‌లో ఆడుకున్నాడు. వేగంగా వస్తున్న బంతులను అలవోకగా స్టాండ్స్‌లోకి పంపిస్తూ స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికే రాజస్థాన్ స్కోరును ఆకాశానికి తీసుకెళ్లిన వైభవ్, ప్రతి బౌలర్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డాడు. అతనిలోని ఆత్మవిశ్వాసం, బంతిని బాదే తీరు చూస్తుంటే భవిష్యత్తు భారత క్రికెట్‌కు ఒక ధ్రువతార దొరికిందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు క్రిస్ గేల్ (30 బంతులు) పేరిట ఉండగా, టీనేజ్ వయసులో ఇంత తక్కువ బంతుల్లో శతకం బాదిన ఘనత మాత్రం వైభవ్‌కే దక్కుతుంది. ఈ అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ రాత్రికి రాత్రే గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. 15 ఏళ్ల వయసులో ఒత్తిడిని అధిగమించి, ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడటం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ ఇన్నింగ్స్ ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ లైనప్ పూర్తిగా చెల్లాచెదురైపోయింది. స్టేడియం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించిన ఈ యువ ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఈ సీజన్‌లోనే కాకుండా ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోవడం ఖాయం. భవిష్యత్తులో ఈ వండర్ కిడ్ మరెన్ని అద్భుతాలు చేస్తాడో వేచి చూడాలి.

# సృష్టించిన కేఎల్ రాహుల్..



ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నమోదైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ టోర్నీలో 150 పరుగులు సాధించిన మొట్టమొదటి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ మెగా టోర్నీలో ఒక ఇన్నింగ్స్‌లో 150కి పైగా పరుగులు సాధించిన ఘనత కేవలం వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ ఎలైట్ జాబితాలో కేఎల్ రాహుల్ చేరాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మైదానంలో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి అభిమానులను ఉర్రూతలూగించాడు. పదునైన బౌలింగ్‌ను సైతం ధీటుగా ఎదుర్కొంటూ ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్వదేశీ ఆటగాళ్లలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డులన్నింటినీ చెరిపేస్తూ భారత క్రికెట్ అభిమానులకు మరపురాని ఆనందాన్ని పంచాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ భారీ స్కోరును అందుకున్న తొలి భారతీయుడిగా రాహుల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవాళీ బ్యాటర్లు ఎవరికీ సాధ్యంకాని అరుదైన ఫీట్‌ను సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. గత రికార్డులను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే, 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన క్రిస్ గేల్ అజేయంగా 175 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే 2008 ప్రారంభ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ ఆర్సీబీపై 158 పరుగులు సాధించాడు. తాజా 2026 సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రాహుల్ సాంప్రదాయక టెక్నికల్ షాట్లకు తోడు బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు పీడకలగా మారాడు. ఈ చారిత్రక ఇన్నింగ్స్ కారణంగా ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించడంలో అత్యంత కీలక పాత్ర పోషించింది. స్టేడియంలో ప్రేక్షకులతో పాటు సోషల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు రాహుల్ ఆటతీరును ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ భారతీయ ఓపెనర్‌గా అతడి స్థానం ఎంత పటిష్టమైనదో ఈ సంచలన ఇన్నింగ్స్ క్రికెట్ ప్రపంచానికి మరోసారి స్పష్టంగా రుజువు చేసింది.






# మెక్సికోలో వారణాసి సందడి
# భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు
# రాజమౌళి వీడియో వైరల్

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నిర్మాతలలో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఈ ఈవెంట్‌కు హాజరై, అక్కడ వారణాసికి సంబంధించిన ఒక స్పెషల్ 'ప్రీ గ్లింప్స్'ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజమౌళి పంపిన వీడియో మెసేజ్ ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా వైరల్ అవుతోంది.

# మాయన్ నాగరికత అంటే ఇష్టం
# బాహుబలిలో అదే అనుసరించా
# వారణాసి కోసం మహేశ్ బాబు కష్టపడుతున్నారు




మాయన్ నాగరికత.. వారి కట్టడాలు.. ఎప్పుడూ నన్ను విస్మయానికి గురిచేస్తూనే ఉంటాయి. 'బాహుబలి' సినిమాలో చూసిన మాహిష్మతి నగరం, అందులోని సిటీ సెంటర్ ఆ అద్భుతమైన సింహాసనం.. వీటన్నిటికీ మెక్సికోలోని ప్రసిద్ధ చిచెన్ ఇట్జా పిరమిడ్లే ఇన్‌స్పిరేషన్‌గా నిలిచాయని, రాజమౌళి తన గత చిత్రాల్లోనే ఈ మెక్సికన్ ఆర్కిటెక్చర్ నుంచి స్ఫూర్తి పొందానని ఈ వీడియోలో తొలిసారి బయటపెట్టారు. ఇక ఇండియన్ మైథాలజీని, గ్లోబల్ స్టాండర్డ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో కలిపి ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించిన వారణాసి ప్రీ గ్లింప్స్‌కు అక్కడి ఆడియెన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా మేకింగ్ హాలీవుడ్ రేంజ్‌లో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక మరోవైపు 'వారణాసి' కోసం మహేష్ బాబు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం హైదరాబాద్ షెడ్యూల్ ముగియడంతో షూటింగ్‌కు చిన్న గ్యాప్ దొరికింది. కానీ రాజమౌళి మాత్రం మహేష్ బాబుకు విశ్రాంతి ఇవ్వకుండా నేరుగా ఆయనను విదేశాలకు పంపించారు. త్వరలోనే 'వారణాసి' తదుపరి షెడ్యూల్ అంటార్కిటికాలోని కఠినమైన మంచు గడ్డల మధ్య జరుగుతుండడంతో అక్కడి మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలకు మహేష్ బాబు శరీరం అలవాటు పడేలా, ప్రస్తుతం ఆయనకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారట. ఎక్కడా టైమ్ వేస్ట్ కాకూడదని జక్కన్న పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. మంచు కొండల్లో చేసే సాహసోపేతమైన పోరాట సన్నివేశాల కోసం మహేష్ ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీపై కూడా వర్క్ చేస్తున్నారు. అడ్వెంచర్ అంటే ఇలా ఉండాలని రాజమౌళి చూపిస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో నటిస్తున్నారు. విలక్షణ నటుడు పృధ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నారు. ఆగస్ట్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టాలని టీమ్ లక్ష్యంగా పెట్టుకుంది. 2027 ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న వారణాసి భారతీయ సినిమా సత్తాను గ్లోబల్ మార్కెట్‌లో మరోసారి చాటడం ఖాయంగా కనిపిస్తోంది. జక్కన్న మార్క్ గ్రాఫిక్స్, కీరవాణి సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడం గ్యారెంటీ. నేను 25 ఏళ్ల నుంచి సినిమాలు చేస్తున్నా. మనం ఎంతో కష్టపడి తెరకెక్కించిన చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. మీరంతా 'ఆర్ఆర్ఆర్'ను ఆదరించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. 'నాటు నాటు' పాటకు ప్రపంచమంతా కాలు కదిపింది. ఆ మూమెంట్స్ చూసినప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది' అని రాజమౌళి తెలిపారు.

# టాక్సిక్‌లో యాక్షన్ సన్నివేశాలు
# అదుర్స్ దర్శకురాలు గీతూమోహన్
# ప్రతిభ అద్భుతం అన్న యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల జూన్ 4కు వాయిదా పడింది.












## సల్మాన్ మూవీకి
# స్పిరిట్ పోటీ కానుందా?

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ కు ప్రస్తుతం కాలం కలిసిరావడం లేదు. ఒకప్పుడు బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సల్మాన్‌ఖాన్, 2016లో వచ్చిన 'సుల్తాన్' సినిమా తర్వాత మళ్ళీ ఆ స్థాయి బ్లాక్ బస్టర్‌ను చూడలేదు. భారీ అంచనాల మధ్య వచ్చిన 'టైగర్ 3, సికిందర్' సినిమాలు కూడా ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఈ ఏడాది రిలీజ్ కావాల్సిన 'మాతృభూమి' సినిమాపై పెద్దగా అంచనాలు లేవు. దీంతో సల్మాన్ మార్కెట్ పడిపోతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇలాంటి తరుణంలో టాలీవుడ్ సెన్సేషనల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు రంగంలోకి దిగారు. ఎంతో కాలంగా బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్న దిల్ రాజు ఈ సారి దర్శకుడు వంశీ పైడిపల్లిని రంగంలోకి దించి ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం, షూటింగ్ కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఈ సినిమాతోనైనా సల్మాన్ బాక్సాఫీస్ వద్ద తన పూర్వ వైభవాన్ని పొందుతారని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఇక్కడే ఒక పెద్ద ట్విస్ట్ ఉంది..! సల్మాన్ ఖాన్‌కు ఈద్ అంటే చాలా సెంటిమెంట్. ప్రతి ఏటా తన సినిమాను ఆ పండుగకే రిలీజ్ చేస్తారు. రాబోయే ఏడాది కూడా మార్చి 9 లేదా 10 తేదీల్లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. చాలా మందికి తెలిసిన విషయం ఏంటంటే.. అంతకంటే ముందే, అంటే మార్చి 5న పాన్ ఇండియా వైడ్ ఒక భారీ తుపాను రాబోతోంది. అదే.. సందీప్ రెడ్డి వంగా, రెబల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' యానిమల్' తర్వాత సందీప్ వంగా నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటు, ఇప్పటికే విడుదలైన ఆడియో టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ 'స్పిరిట్'పై అంచనాలను భారీగా పెంచేశాయి. వచ్చే ఏడాది అందరికన్నా ముందే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయడంతో మిగతా హీరోలు తమ సినిమాలను వాయిదా వేసుకుంటారు. కానీ, సల్మాన్ ఖాన్ మాత్రం పక్కాగా అదే వారంలో బరిలోకి దిగుతున్నారు. 'స్పిరిట్' రిలీజ్ అయిన కేవలం 5 రోజుల గ్యాప్‌లోనే సల్మాన్ సినిమా రావడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఈ 5 రోజుల గ్యాప్ అనేది రెండు సినిమాలపై ప్రభావం చూపుతుంది. మాత్రం సల్మాన్ ఖాన్‌కు అది పెద్ద అడ్వాంటేజ్ అవుతుంది.

# గాయపడ్డ సింహంలో
# పులిహోర పాట

'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు తరుణ్ భాస్కర్. ఆయన.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించారు. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. 'ప్రేమకి పులిహోర కలిపామా.. ఇలాగ రాచేసి.. పెళ్లికి రూటే వేశామా.. మరోటి జతచేసి' అంటూ సరదాగా సాగిన ఈ పాటకు స్వీకర్ అగస్తీ స్వరాలతో పాటు సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఇందులో తరుణ్ – మానసల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఓ ట్రెండీ కథతో రూపొందిన సినిమా. దీనికి సూర్య ప్రకాశ్ జోస్యుల కథ అందించగా.. విద్యా సాగర్ చింత ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656